

కార్పొరేటర్లు, అధికారులతో కలిసి గుంతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

చందానగర్, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఎక్కడ ఏ సమస్య తలెత్తినా తెలుసుకుని పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ శాంతినగర్‌కాలనీలోని రోడ్డుకుంగి ఏర్పడిన భారీ గుంతను కార్పొరేటర్లు మంజుల, ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఓపెన్‌నాలోని నీరు డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లోకి చేరడంతో రోడ్డు కుంగడంతో భారీ గుంత ఏర్పడిందన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని, వాహనదారులకు, పాదచారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం బ్రిజేష్‌కుమార్, డీజీఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ బిక్కు. లాల్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, కృష్ణరావు, భవాని, కాలనీవాసులు పాల్గొన్నారు.

అంబీర్‌చెరువులో గుర్రపుడెక్క తొలగింపు



పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

హైదర్‌నగర్, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ ప్రగతినగర్ అంబీర్ చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా గుర్రపుడెక్క తొలగింపు పనులను జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అంబీర్‌చెరువు సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు తుదిదశలో ఉన్నాయని, చెరువు చుట్టుపక్కల ప్రజల విజ్ఞప్తి మేరకు గుర్రపుడెక్కను తొలగిస్తున్నట్లు తెలిపా రు. పనులు వేగంగా నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్లు మహాదేవ్, దేవి, నాయకులు నిరంజన్‌గౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు భవానీనగర్‌లో విశ్వకర్మయజ్ఞం, పూజలు

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబర్ 16(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ భవానీనగర్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో మం గళవారం స్వామి వారి ప్రత్యేక పూజలు, విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ వేడుకలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి పూజలు, యజ్ఞం, మధ్యాహ్నం ఒంటి గంటకు భక్తులకు అన్నదానం ఉంటుందని తెలియజేశారు. భక్తులు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు.



విద్యార్థులతో వెంకట సుబ్బయ్య

నేటి విద్యార్థులే భావితరాల మేధావులు

జీడిమెట్ల, సెప్టెంబర్ 16(ఆంధ్రజ్యోతి): నేటి విద్యార్థులు భావితరాల మేధావులు కావాలని ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మేనేజర్, డైరెక్టర్ కె.వెంకటసుబ్బయ్య అన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో పది, ఇంటర్ తరగతుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులకు జగద్గిరిగుట్ట డివిజన్‌లోని సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీలో రూ.10 వేల చెక్కులను డీజీఎం మురళీకృష్ణతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో అత్యంత పేద, మధ్య తరగతి ప్రజలే నివసిస్తున్నారని, వారి పిల్లలు ఇష్టపడి చదువుతూ, పరీక్షల్లో మంచి మార్కులు సాధించి, ఈ ప్రాంతానికి పేరు తేవడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో రమేష్‌కుమార్, రమ్యకృష్ణ, కన్నబాబు, కిరణ్‌కుమార్, సాయిశంకర్, బ్రహ్మనాయుడు, సాయికుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

హైదర్‌నగర్, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): రెండు బైక్‌లు ఢీ కొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాలకు చెందిన శ్రావణ్‌కుమార్ కేపీహెచ్‌బీ రోడ్‌నెంబర్-1లో నివాసం ఉంటాడు. సోమవారం మధ్యాహ్నం ఇంటికి వెళ్లేందుకు తన స్నేహితుడు రాఘవేంద్రరావుతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తూ యూటర్న్ తీసుకునే క్రమంలో ఎదురుగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొట్టింది. దీంతో శ్రావణ్‌కుమార్ తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం దగ్గరలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను టీపీసీసీ రాష్ట్ర జాయింట్ కో-ఆర్డినేటర్ గడ్డమీది భరత్‌కుమార్ తన అనుచరులతో గాంధీభవన్‌లో కలిసి వేంకటేశ్వరస్వామిపటాన్ని అందజేశారు. - జీడిమెట్ల



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలుబస్తీలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ ఆయా కాలనీల ప్రజలు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను ఆయన నివాసంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

- గాజులరామారం (ఆంధ్రజ్యోతి)



వివేకానందనగర్ డివిజన్ ఈనాడు కాలనీలో గణనాథుడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లిలోని జైహింద్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన గణేశుడి చేతిలోని పెద్ద లడ్డూను 2 లక్షలా 15 వేలా 1 రూపాయికి వేలం పాడి దక్కించుకున్న ఉగ్గిరాల వీరాంజనేయులు (మార్కండేయులు కొడుకు)

చిన్న లడ్డూ 1,10,001 రూపాయికి ఒగ్గని అంజనేయులుయాదవ్ సొంతం చేసుకున్నాడు.



తరలిన గణనాథులు

- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, నాయకులు
- యువతీ, యువకుల కేరింతలు
- సందడిగా పలు కాలనీలు, బస్తీలు



నిమజ్జనం కోసం చెరువు కట్టపై నిలిచిన ట్రాక్టర్లు

(జోన్‌బృందం, ఆంధ్రజ్యోతి)

నిమజ్జన కార్యక్రమానికి కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లిలోని పలు చెరువుల వద్ద భారీ క్రేన్‌లను అధికారులు ఏర్పాట్లు చేశారు. కూకట్‌పల్లిలో ఐడీఎల్ ట్యాంక్ (రంగదాముని చెరువు) ఏర్పాట్లు పూర్తి చేశారు. మూసాపేట్ భారీ గణనాథుడి నిమజ్జనానికి అధిక ప్రాధాన్యం ఉంటుంది. ఐడీఎల్ ట్యాంక్‌లో నిమజ్జనం అయ్యే విగ్రహాల్లో ఇదే పెద్దది కావడం విశేషం. దీని కోసం ప్రత్యేకంగా క్రేన్ ఏర్పాటు చేశారు. 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటలూ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షిస్తున్నారు. బాలానగర్ డివిజన్ ఇందిరానగర్, శ్రీశ్రీనగర్‌లో ఏర్పాటు చేసిన గణేశులను ఎమ్మెల్యే కృష్ణారావు సందర్శించి పూజలు నిర్వహించారు. వివేకానందనగర్ డివిజన్ ఈనాడుకాలనీలో వినాయకమండపం వద్ద ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేశారు.

గణనాథుడికి తప్పని ట్రాఫిక్ కష్టాలు

పేట్‌బషీరాబాద్: తొమ్మిది రోజులు నిత్య పూజలందుకున్న గణనాథునికీ నగరంలో ట్రాఫిక్ కష్టాలు తప్పలేదు. జీడిమెట్ల డివిజన్, వెన్నెల గడ్డ హెన్నాచెరువులో గణేశుల నిమజ్జనానికి వచ్చిన వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుని గంటల కొద్దీ నిరీక్షణ తప్పలేదు. గణేశులను వెన్నెలగడ్డ చెరువులో నిమజ్జనం చేసేందుకు ట్రాక్టర్లు, ట్రాలీ ఆటోలు, తోపుడు బండ్లతో వచ్చారు. చెరువు వద్ద ఒక క్రేన్‌తోనే వినాయకులను నిమజ్జనం చెయ్యడంతో వినాయకులతో పాటు నిర్వాహకులు తెల్లవారుజాము వరకు నిరీక్షణ చేయాల్సి వచ్చిందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం సామాజిక మాధ్యంలో వైరల్ కావడంతో అధికారులు సోమవారం మరో క్రేన్‌లను ఏర్పాటు చేశారు.



మూసాపేట్ భారీ గణనాథుడితో అసోసియేషన్ కార్యవర్గం



బాలానగర్ డివిజన్ ఇందిరానగర్, శ్రీశ్రీనగర్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సందర్శించి గణపతులకు పూజలు చేశారు. ఎమ్మెల్యేను మండప నిర్వాహకులు సత్కరించి ప్రసాదం అందజేశారు



మియాపూర్ డివిజన్ గణనాథుడి మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్



వివేకానందనగర్ సుమిత్రానగర్‌లోని గణేశుడి వద్ద పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి తదితరులు



కొండాపూర్ డివిజన్ అంజయ్యనగర్‌లో సాగర సంఘం పూజల్లో పాల్గొన్న జగదీశ్వర్‌గౌడ్



జీడిమెట్ల: జగద్గిరిగుట్ట డివిజన్‌లోని సంజయ్‌పురి కాలనీ కన్యాకాపరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద అన్నదానంలో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్ యాదవ్, సంక్షేమ సంఘం సభ్యులు



పేట్‌బషీరాబాద్: జీడిమెట్లలో నిర్వహించిన వినాయక మండపాల వద్ద పూజలు నిర్వహించి, అన్నదానం ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్‌సింహారెడ్డి



కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లోని ఉద్భవ ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఆస్పత్రిలో మట్టి గణేశుడిని నిమజ్జనానికి తరలిస్తున్న డాక్టర్లు కొల్లి శిరీష, ముక్తినేని వినోద్, కోన రాజశేఖర్, కోన కల్పన, పోలీస్‌పటేల్ జైపాల్‌రెడ్డి, ఉద్యోగులు



బాలానగర్‌లోని గణేశ్ మండపాలను కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి సందర్శించారు. సీనియర్ నాయకుడు మందడి సుధాకర్‌రెడ్డి, మహ్మద్ ఖాజ, సుజాతగౌడ్



రాఘవేంద్ర బస్తీలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలోని గణనాథుడికి పూజా కార్యక్రమంలో కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, తూము వేణు, కైలా, గడ్డం శ్రీను, బీరప్ప, స్వామిగౌడ్ బండి రమేష్ ఉన్నారు.



ఓల్డుబోయినపల్లి డివిజన్ మల్లికార్జునకాలనీ, బస్తీలలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను కార్పొరేటర్ నర్సింహ్మయాదవ్ సందర్శించి పూజలు చేశారు.

బాలానగర్ ఫిరోజ్‌గూడ శివాలయం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానంలో మాజీ కార్పొరేటర్ నరేంద్రాచార్య, బీఆర్ఎస్ నాయకులు, అసోసియేషన్ సభ్యులు





బాలానగర్ రైజింగ్ స్టార్స్ టీం ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన యువకులు



బాలానగర్ చరబండరాజు కాలనీ డా.బీఆర్ అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో పూజలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకుడు ధారం సతీష్‌గుప్తా తదితరులు



ఓల్డుబోయినపల్లి హస్మత్‌పేట్‌లోని బోయిన్ చెరువు వద్ద గణేశ్ నిమజ్జనాలు చేశారు



కుత్బుల్లాపూర్‌లో..

అనాథ పిల్లల సంక్షేమానికి లడ్డూ డబ్బులు

రాయదుర్గం, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి టీఎన్‌జీఓ కాలనీలోని మైహోం విహంగ్‌లో వినాయక లడ్డూ వేలం పాటలో వచ్చిన మొత్తాలను అనాథాశ్రమ పిల్లల సంక్షేమానికి వినియోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసారి వేలం పాటలో రూ.5.30 లక్షలకు కమ్యూనిటీవాసి భూనపతి ఫ్రెండ్స్ దక్కించుకున్నారు. ప్రతి సంవత్సరం ఇలానే సగం నగదు పలు చారిటీలకు కేటాయిస్తామని, ఆ చారిటీ నిర్వాహకులు చేస్తున్న పనులు చేసి కనీసం రెండు చారిటీలకు ఈ డబ్బులు ఉపయోగిస్తామని నిర్వాహకులు తెలిపారు. కిడ్స్ లడ్డూ వేలంలో రూ.1,11,111లకు శ్రీకాంత్ కుమారుడు నిహాల్ దక్కించుకున్నాడని, ఈ మొత్తాన్ని 100 శాతం చారిటీకి ఖర్చు చేస్తామని తెలిపారు. వీటితో పాటు దేవుడికి అలంకరించిన వస్త్రాలు వేలం వేయ్యగా రూ.1,16,116కు ఎం.సందీప్ దంపతులు సొంతం చేసుకున్నారని, ఆ నిధులను సైతం చారిటీకి వినియోగిస్తామని కమ్యూనిటీవాసులు తెలిపారు.



లడ్డూను దక్కించుకున్న భూనపతి ఫ్రెండ్స్, బాలుడు నిహాల్

పోటాపోటీగా లడ్డూల వేలం



లడ్డూను దక్కించుకున్న బొప్పన శ్రీకాంత్

హైదర్‌నగర్, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ కమలాప్రసన్ననగర్‌లోని కమలా ప్రసన్ననగర్ గణనాథుడు ఆదివారం నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో సంతోష్‌రెడ్డి రూ.3.65 లక్షలకు దక్కించుకున్నాడు. అదే విధంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ కాకతీయనగర్ కాలనీ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డూ వేలం పాటలో బొప్పన శ్రీకాంత్ రూ.1,00,116లకు దక్కించుకున్నారు.



లడ్డూను రూ.3.65 లక్షలకు దక్కించుకున్న సంతోష్‌రెడ్డి

పేట్‌బషీరాబాద్: జీడిమెట్ల డివిజన్‌లో ఫస్ట్ ఎవెన్యూ కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక లడ్డూను రూ.1,31,000లకు భక్తులు దక్కించుకున్నారు. పెద్ద లడ్డూను రూ.80 వేలకు రవీంద్రగుప్తా దంపతులు దక్కించుకోగా, చిన్న లడ్డూను రూ.51,000లకు శరణ్‌రాజు దంపతులు దక్కించుకున్నారు. వినాయకుడిని కాలనీలోనే నిమజ్జనం చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు తెలిపారు.

జుట్టు రాలడం పెద్ద సమస్యే

- ఒత్తిడి, హార్మోన్ల మార్పులు, వాతావరణ కాలుష్యం కారణం
- మూడు నెలల్లో వంద మందికి హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్

హైదరాబాద్‌సిటీ, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): జుట్టు పల్చబడటం, బట్టతల సమస్యకు వంశపారంపర్యం, ఒత్తిడి, హార్మోన్ల మార్పులు, సరైన ఆహారం, వాతావరణ కాలుష్యం వంటి అంశాలు ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయని మెడికవర్ ఆస్పత్రి ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ రాజశేఖర్ మాదా ల వివరించారు. ఆస్పత్రిలో మూడు నెలలో వంద మందికి హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసిన సందర్భంగా సోమవారం వివరాలను వెల్లడించారు. జుట్టు రాలడం ఇప్పుడు పెద్ద సమస్యగా మారిందని, 85 శాతం ఎక్కువ మంది పురుషులు, 40 శాతం మంది స్త్రీలు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో జుట్టు పల్చబడటం లేదా బట్టతల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. దీంతో చాలా మంది హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. వెంట్రుకలు తగ్గడం లేదా బట్టతల, పాచెస్ ఉన్న వ్యక్తులు ప్రత్యేకించి మందులు, వైద్య చికిత్సలతో సత్ఫలితాలు రాకపోతే మార్పిడి చేయాల్సి వస్తుందన్నారు. ఫోలిక్యులర్ యూనిట్ ఎక్స్‌ట్రాక్షన్ (ఎఫ్‌ఏఈ) వంటి ఆధునిక హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ విధానాలు అత్యంత సురక్షితమైనవని డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. సాంకేతికతలో తక్కువ-రిస్క్, డే కేర్ విధానంగా మారాయన్నారు. జుట్టు మార్పిడి కేవలం పురుషులకు మాత్రమే కాదు చాలా మంది మహిళలు కూడా ఈ ప్రక్రియ నుంచి ప్రయోజనం పొందుతున్నారని ఆయన వివరించారు. ముఖ్యంగా బట్టతల లేదా హార్మోన్ల అసమతుల్యత కారణంగా జుట్టు సన్నబడటం, శస్త్రచికిత్సల కారణంగా జుట్టు కోల్పోయిన రోగులు కూడా ఈ ప్రక్రియకు ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. ఈ చికిత్స కేవలం 4 నుంచి 5 గంటల వ్యవధిలో పూర్తి చేస్తామని, తర్వాత వెంటనే ఇంటికి వెళ్లొచ్చని వివరించారు.

కర్ణాటక నుంచి టెట్రా మద్యం

నగరంలో విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

పేట్ బషీరాబాద్ సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా ఇతర రాష్ట్రాల నుంచి గుట్టుచప్పుడు కాకుండా టెట్రా మద్యం ప్యాకెట్లు తెచ్చి నగరంలో విక్రయించేందుకు యత్నిస్తున్న వ్యక్తిపై కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ మహదేవపురంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న భవనం వద్ద శివ సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. కర్ణాటక రాష్ట్రం సేడం జిల్లా నుంచి ఓ ప్రైవేట్ ట్రావెల్స్‌లో 67 టెట్రా మద్యం ప్యాకెట్లు దిగుమతి చేసుకొని విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు అతను సెక్యూరిటీగా ఉంటున్న నిర్మాణ భవనం వద్ద దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అతడి వద్ద ఉన్న టెట్రా మద్యం ప్యాకెట్స్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

నెల రోజుల్లో 8 బైక్‌లు చోరీ

బైక్ దొంగల ఆటకట్టించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు
ఇద్దరి అరెస్టు, బైక్‌లు స్వాధీనం

హైదరాబాద్‌సిటీ, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): నగరంలో వరుస బైక్ చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు ఘరానా దొంగల పోలీసులు ఆటకట్టించారు వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారి నుంచి 8 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుదీంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల సిటీ కమిషనరేట్ పరిధిలోని ఎస్ఆర్‌నగర్, బంజారాహిల్స్, మదురానగర్, కాచిగూడ, దోమలగూడ తదిర ప్రాంతాల్లో వరుసగా బైక్ చోరీలు జరుగుతున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుదీంద్ర ఆదేశాలతో వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగారు. టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించి నేరస్థులపై నిఘా పెట్టి ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకున్నారు.

- **నెల రోజుల క్రితం జైలు నుంచి బయటకు..**

ఇద్దరు దొంగలను పట్టుకున్న పోలీసులు.. వారిని విచారించగా ఇద్దరూ కడప జిల్లాకు చెందిన ధర్మతేజ అలియాస్ సన్ని, గుర్రప్ప అలియాస్ సంపత్‌గా తేలింది. ధర్మతేజ గతంలో కడప, విజయవాడ, హైదరదాబాద్‌లలో బైక్ చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లాడు. ఆగస్టు మొదటి వారంలో జైలు నుంచి విడుదలైన సన్ని తన స్నేహితుడు సంపత్‌తో కలిసి ముఠాగా ఏర్పడ్డాడు. హైదరాబాద్‌లో బైక్‌లు చోరీ చేసి, సులభంగా డబ్బులు సంపాదించాలని పథకం వేశాడు, అనుకున్నదే తడవుగా ఇద్దరూ కలిసి ఇటీవల నగరంలో నెల రోజుల వ్యవధిలోనే 8 బైక్‌లు చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఎస్ఆర్‌నగర్ పోలీసులు నిందితులను రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.